తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు  నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి  కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
26 ఏప్రిల్ 2024
పేజీలు : 08



# తూర్పు డివిజన్‌లో కూల్ మర్డర్స్!

## అన్నీ పరోక్ష హత్యలే!

- గిరిజనులు, వ్యవసాయ కూలీలు బలి పశువులు
- గ్రామ జనాభాలో 15% కుటుంబాలు భర్తను కోల్పోయిన వారే
- గుడుంబా మాఫియాను అరికట్టలేరా! ముగింపనేది లేదా!

**తూర్పు డివిజన్ లో మూడు మహాముత్తారం, మహాదేవపూర్, పలిమెల మండలాల గ్రామాలు పూర్తిగా వెనుకబడిన గ్రామాలు. ఇక్కడి ప్రజలు, రైతులు, రైతు కూలీ లు, గిరిజనులు, గిరిజనేతరులు గుడుంబాకు అలవాటు పడి మరణాలు సంభవించి దాదాపు 15% కుటుంబాలు భర్తను కోల్పోయి విధవరాలుగా మారుతున్నారు. ఈ కూల్ మర్డర్స్, పరోక్ష హత్యలకు గుడుంబా ముడి సరుకు తయారీదారులని ప్రజలు ఆరోపిస్తున్నారు.**

**- కాటారం, ఏప్రిల్ 25 (జనంసాక్షి) :**



చిన్న తనంలో పెళ్లిళ్లు అయిన కుటుంబాలు ఒకరు, ఇద్దరు సంతానం కాగానే గుడుంబాకు బానిసై మృతి చెందుతున్నారు. కుటుంబాన్ని భర్తను కోల్పోయిన ఆ స్త్రీ ఇద్దరు ముగ్గురు పిల్లల పోషణను భరిస్తూ కూలి నాలి చేసుకుంటూ పూరి గుడిసెలో జీవనం సాగిస్తున్నారు. నాటు సారా తక్కువ ధరకు దొరకడం వల్ల దానికి బానిసై బలై పోతున్నరు. ఆర్థికంగా దెబ్బ తినడం, పోషణ భారం ఎక్కువ కావడం వల్ల పిల్లల చదువులు చదివించలేక ఉన్న ఊరుని వదిలిపెట్టి వలస కూలీలుగా మారుతున్నారు. 30 నుంచి 35సం.ల వయస్సులో కుటుంబ పెద్ద దూరమైతే భార్య, పిల్లలు పడే బాధ, చేతికందివచ్చిన కొడుకు చేయూత నియ్యాల్సిన టైంలో దూరమైతే ఆ తల్లిదండ్రులు పడే ఆవేదన అంతా ఇంతా కాదు.

**ఆ మండలాలే మాఫియాకు అనుకూలం**

మహాముత్తారం, పలిమెల మండలాలు అడవి ప్రాంతంలో ఉండడం వలన గుడుంబా తయారీ మాఫియా విచ్చల విడిగా అడవిలోనే తయారు కేంద్రాలను ఏర్పాటు చేసి అక్కడినుంచి గ్రామాలకు ఏజెంట్ల ద్వారా సరఫరా చేస్తున్నారు.

**గుడుంబా మాఫియా ఆగడాలకు అంతం లేదా!**

అడపాదడపా ఎన్నికలు రాగానే ఒక జీపు యందు గడ్డపారలు, సలాకలు వేసుకొని ఏదో ఒక దండులాగా వచ్చి డ్రమ్ములు పగులగొట్టి, ఫోటోలు దిగుతూ హడావుడి చేసి ఎవరో ఒక అనామకుడు వారికి సంబంధం లేని వాడిని బలి పశువును చేసి వెళ్లి పోతారు. ఇది ఎన్నాళ్లు కొనసాగుతుంది. ఒక్క ఎన్నికలప్పుడు మాత్రమే గుడుంబాను అరికట్టాలని గుర్తుకు వస్తుందా! మిగతా సమయం ఏం చేస్తుంది. ఇది చాలా కాలం నుండి నడుస్తూనే ఉంది. ఒకప్పటి సారా వ్యాపారానికి ప్రభుత్వ టెండర్లు మిగతా 2లో..



## పరీక్షలో ఫెయిల్ అయ్యానని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**నస్పూర్, ఏప్రిల్ 25, (జనం సాక్షి) :** ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో ఫెయిల్ అయ్యానని విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నస్పూర్ పట్టణంలో జరిగింది.శ్రీరాంపూర్ ఎస్సై ఎం సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం నస్పూర్ పట్టణం సుభాష్ నగర్ కు చెందిన నూన్ సావత్ అరవింద్ (17) ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు.బుధవారం వెలువడిన ఫలితాల్లో గణితంలో ఫెయిల్ అయ్యాడు.దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన అరవింద్ బుధవారం రాత్రి ఇంటి ఆవరణలో రాడుకు ఉరి వేసుకోగా గురువారం ఉదయం కుటుంబ సభ్యులు లేచి చూసే సరికి చనిపోయాడు.తండ్రి రాజేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ సంతోష్ వెల్లడించారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురు స్నేహితులు దుర్మరణం

- మరణంలోనూ వీడని స్నేహం
- ఇల్లంద గ్రామ సమీపంలో సంఘటన

**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 25 (జనం సాక్షి) :** వర్ధన్నపేట పట్టణ శివారు ఆకేరు వాగు వంతెన వద్ద వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు ఇంటర్ విద్యార్థు లు మృతి చెందారు.వీరంతా 17 ఏళ్ల వయసు వారే. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వర్ధన్నపేటకు చెందిన పొన్నం గణేశ్, ఇల్లంద గ్రామానికి చెందిన మల్లేపాక సిద్ధు, వరుణ్ తేజ్, పొన్నాల ఆనిల్ కుమార్‌లుగా గుర్తింపు..ఒకే



ద్విచక్ర వాహనంపై ఇల్లంద నుంచి వర్ధన్నపేట వైపు వెళుతుండగా.. ఎదు రుగా వస్తున్న ప్రయివేటు ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ బస్సు హనుమకొండ జిల్లాలో బుధవారం నిర్వహించిన ఎన్నికల సభకు ప్రజలను తరలించి తిరిగి ఖాళీగా వెలుతున్న క్రమంలో ఈ ఘటన జరిగినట్టు తెలిసింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే చనిపోగా.. తీవ్రంగా గాయపడిన ఓ విద్యార్థి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వీరిలో గణేశ్ బుధవారం వెల్లడైన ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణుడ య్యాడు.అతను తన ముగ్గురు స్నేహి తులతో కలిసి సాయంత్రం విందు చేసుకొని ఒకే ద్విచక్ర వాహనంపై మిగతా 2లో..

## రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలి

- పీఎం కిసాన్ ఈ కేవైసి లో సమస్య ల లేకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ములుగు బ్యూరో, ఏప్రిల్25 (జనం సాక్షి) :** వ్యవసాయ క్షేత్రం లోని రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వ్యవసాయ అధికారి జయచంద్ర తో కలిసి వ్యవసాయ రంగం పై వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం చేసే రైతులకు స్థానిక వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అందుబాటులో ఉండాలని వ్యవసాయం లో రైతుల కు వచ్చే సమస్యలను పరిష్కరించాలని , సమస్య తీవ్రతను బట్టి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. వివిధ అంశాలలో రైతులకు వచ్చే సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. క్లస్టర్ ల వారిగా ఉండే వ్యవసాయ అధికారులు స్థానిక ఫర్టీలైజర్ దుకాణాలలో ఉండే స్టాక్ పై దృష్టి పెట్టాలని, షాప్ యజమానులు మందులు కొనుగోలు చేసిన తరువాత రైతులకు తప్పని సరిగా రశీదు ఇవ్వాలని తెలిపారు. పీఎం కిసాన్ ఈ కెవైసి లో సమస్యలు రాకుండా చూడాలని అన్నారు.రైతుల భూముల



స్వర్వే నంబర్ ఆధారంగా పంటల వారిగా క్రాప్ బుకింగ్ చేయాలని తెలిపారు. వ్యవసాయ అధికారులను ఈపాస్ ఏఈఓ లాగిన్ ఏ విధంగా పని చేస్తుందో అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మిగతా 2లో..

# ప్రలోభాలకు గురి చేసే చర్యలను అరికట్టాలి

● ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా..

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 25 (జనం సాక్షి)** : ప్రలోభాలకు గురి చేసే చర్యలను అరికట్టేందుకు నిత్యం గట్టి నిఘా ఉంచాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా పేర్కొన్నారు. గురువారం ఆయన 107 వర్ధన్నపేట అసంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ఆనంతసాగర్, హాసన్ పర్తి చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా సందర్శించి స్టాటిక్ సర్వేలెన్స్ టీం నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ ల వద్ద రికార్డులను పరిశీలించారు. వాహన రాకపోకలు గమనించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని



క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అప్రమత్తతో చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వహించాలని సూచించారు. సిబ్బంది పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున అక్రమ మద్యం, నగదు సరఫరా కాకుండా పటిష్టంగా నిఘా పెట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. స్టాటిక్ సర్వేలెన్స్ టీం సభ్యులు, అసిస్టెంట్ ఇంజినీర్, ఎల్ ఓ తదితరులు పాల్గొన్నారు.చి రాష్ట్రస్థాయిలో నిలి చాడు. ముదిరాజ్ ముద్దుబిడ్డ గా మంచి ప్రతిభ కనబ రిచిన బయ్య రామ్ చరణ్ ను, నానమ్మ బయ్య చంద్ర కళ తో పాటు, బంధువులు అల్లం సుధాకర్ - లలిత, అల్లం ప్రభాకర్ - మల్లికా, అల్లం రవి - రజిత, అల్లం శ్రీను - మంజుల, శాగ శ్రీనివాస్ - శోభ, నారాబోయిన గోపాల్ -సంధ్య, రవళి, పవన్ కళ్యాణ్,నితిన్, నవీన్, కాలనీ వాసులు, స్నేహితులు, ముదిరాజ్ బంధువులు తదితరులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురు స్నేహితులు దుర్మరణం

తిరిగి ఇళ్లకు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాద తీవ్రతకు నలుగురు విద్యా ర్థులు సుమారు 50 మీటర్ల దూరంలో చెల్లాచెదురుగా ఎగిరి పడ్డారు. వీరంతా వారి తల్లిదండ్రు లకు ఒక్కరే కుమారులు. ఇల్లంద గ్రామానికి చెందిన ముగ్గురు ఒకే రోజు చనిపో వడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయా కుటుంబ సభ్యుల రోదనలు నిన్నంటాయి. ఘటనా స్థలం వద్ద మలుపు ఉండటం.. రెండు వాహనా లు వేగంగా రావడంతో ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు.

## రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలి

ములుగు మండలంలోని రామచంద్రపురం గ్రామం లోని దుబాసి చంద్రమౌళి ఫర్టిలైజర్ షాప్ ను సందర్శించారు. షాప్ లోని స్టాక్ వివరాలు, రశీదులు పర్యిలించారు. ఈపాస్ యంత్రాల పనితీరు, తదితర వివరాలను షాప్ యజమానిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఏడి కే.శ్రీపాల్ , ఏటూరు నాగారం ఏడి యన్.శ్రీధర్ , స్థానిక వ్యవసాయ అధికారి సంతోష్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు డివిజన్‌లో కూల్ మర్డర్స్!

ఉండేవి. అప్పుడు ప్యాకెట్ సారా క్రింద గ్రామాలలో డిపోలు ఉండేవి. దాని వల్ల ఎవరికి అతిగా నష్టం సంభవించలేదు. అప్పుడు కూడా గుడుంబాకు వ్యతిరేకంగా పోరాటం జరిగింది. దాని నుండి ప్రభుత్వం సారాపై నిషేధం విధించారు. దీన్ని అలుసుగా తీసుకొని కొంతమంది సారా తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసి అమాయకుల జీవితాలను పరోక్షంగా లికూల్ మర్డర్స్‌లి చేస్తున్నారు. ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకుంటే తప్ప ముగింపు లేదని చెప్పు వచ్చును. ఆబ్కారీశాఖను పటిష్టం చేసి, పోలీసు వ్యవస్థకు కొన్ని అధికారాలు ఇచ్చి నిత్యం తిరిగేందుకు మొబైల్ స్క్వాడ్,యాంటీ గుడుంబా టీం ఏర్పాటు చేస్తే తగ్గుతుందని అందరూ భావిస్తున్నారు.

**గుడుంబా తయారీకి ముడిసరుకు**

ఏంజిల్ ఈస్ట్ ప్యాకెట్లు, చక్కెర వాడుతున్నారు.



దీన్ని కిరాణా వ్యాపారులు మాఫియాకు అనుబంధంగా ఉన్నవాళ్లు నేరుగా అటవీ ప్రాంతానికి ట్రాన్స్ పోర్ట్ వాహనాల ద్వారా సరఫరా చేస్తున్నారు. చక్కెరను ఎలాగూ పట్టుకోరనే ధీమా వ్యాపారులలో వ్యక్తం అవుతోంది.

# జేఈఈ అడ్వాన్స్‌కు సైనిక్ స్కూల్ ఎంపిక

**భూనాపురం, ఏప్రిల్ 25 (జనం సాక్షి)** : జేఈఈ అడ్వాన్స్ కు అశోక్ నగర్ గ్రామంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ సైనిక్ స్కూల్ విద్యార్థులు బుధవారంవిడుదల చేసిన జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాలలో సైనిక్ స్కూల్ అశోక్ నగర్ విద్యార్థులు 40 మంది పరీక్ష రాయగా 19 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ కు అర్హత సాధించినసైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ శ్రీనివాస స్వామితెలిపారు. 80 నుండి 89 శాతంఒక విద్యార్థి, 70 నుండి 79 శాతంముగ్గురు విద్యార్థులు, 60 నుండి 69 శాతంఏడుగురు విద్యార్థులు, 50 నుండి 59 శాతం ఏడుగురు విద్యార్థులు మరియు 40 నుండి 49 శాతం ఒక విద్యార్థి అర్హత పొందినట్లు తెలుపుతూ. అత్యధికంగా 85 శాతం మార్కులతో కావాలి ప్రశాంత్ మొదటి స్థానం, రామావత్ ప్రదీప్ కుమార్ 77 శాతం మార్కులతో రెండవ స్థానంలో ఉన్నట్లు తెలిపారు. జేఈఈ అడ్వాన్స్ కు అర్హత సాధించిన విద్యార్థులను సైనిక్ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ శ్రీనివాస స్వామి, డైరెక్టర్ కళ్యాణ్ వై శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ బి వెంకటేశ్వర్లు, అధ్యాపక బృందం అభినందించారు.

# బీజేపీ అబద్ధపు ప్రచారాలు నమ్మొద్దు

● కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట, ఏప్రిల్ 25 (జనంసాక్షి)** : మోదీ ప్రభుత్వాన్ని ఢిల్లీ నుండి తరిమికొట్టాలని బీజేపీ అబద్ధపు ప్రచారాలు ప్రజలు నమ్మొద్దని ప్రభుత్వ సంస్థలను అమ్మే బీజేపీ కావాలా దేశ అభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ పార్టీ కావాలో ప్రజలే ఆలోచన చేయాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం అన్నారు. నర్సంపేట పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యులు సీనియర్ నాయకుడు గండి గిరి తోపాటు 30 కుటుంబాలు నర్సంపేట గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పేదలకు ఏడాదికి 100 రోజులు పని కల్పించాలని ఉపాధి హామీ చట్టం తీసుకచ్చిందని కానీ ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం కేవలం ఏడాదికి 42 రోజులె పని కల్పిస్తుంది అని మళ్ళీ కేంద్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏడాదికి 100 రోజులు పని కల్పించడంతో పాటు గతంలో మాదిరిగానే పని ముట్లు అందిస్తామని ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలు అందిస్తామని అన్నారు. తెలంగాణను కెసిఆర్ దుర్మార్గపు పాలనతో సర్వనాశనం చెశారు. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం



రామానంద్, జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్ళపెల్లి రవీందర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, 16వ వార్డు అధ్యక్షులు బాణాల శ్రీనివాస్-ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు..

## ఇంటర్ సెకండియర్‌లో 979 మార్కులు సాధించిన ముదిరాజ్ ముద్దుబిడ్డ




**స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్ 20 (జనం సాక్షి)** : ఇంటర్ సెకండియర్ లో 1000 మార్కులకు గాను 979 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిన నయీమ్ నగర్ చెందిన ముదిరాజ్ ముద్దుబిడ్డ. హన్మ కొండ మండలంలోని నయీమ్ నగర్ లోని ప్రేమ్ నగర్ కాలనీకి చెందిన బయ్య రమ -కీ"శే. బయ్య రాజు దంపతుల పెద్ద కుమారుడు బయ్య రామ్ చరణ్ హైదరాబాదులోని నారాయణ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివి మంచి ప్రతిభ కనబరిచి ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 979 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలి చాడు. ముదిరాజ్ ముద్దుబిడ్డ గా మంచి ప్రతిభ కనబ రిచిన బయ్య రామ్ చరణ్ ను, నానమ్మ బయ్య చంద్ర కళ తో పాటు, బంధువులు అల్లం సుధాకర్ - లలిత, అల్లం ప్రభాకర్ - మల్లికా, అల్లం రవి - రజిత, అల్లం శ్రీను - మంజుల, శాగ శ్రీనివాస్ - శోభ, నారాబోయిన గోపాల్ -సంధ్య, రవళి, పవన్ కళ్యాణ్,నితిన్, నవీన్, కాలనీ వాసులు, స్నేహితులు, ముదిరాజ్ బంధువులు తదితరులు అభినందించారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన



**భైంసా ఏప్రిల్ 25 (జనం సాక్షి)** : మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భైంసా మండలం లోని దేగాం గ్రామ పంచాయితీ కార్యలయంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సును సూపర్వైజర్ లు భారతి మరియు వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది మేడం మాట్లాడుతూ అమ్మాయిలకు 18 సం', అబ్బాయిలకు 21 సంవత్సరాలు ఉండాలని అన్నారు ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే మాకు సమాచారం అందిచాలని అన్నారు. బాల్య వివాహం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయాని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ చోటన్న, ఎన్‌సీడీపీఎస్ సూపర్ వైజర్ వెంకట లక్ష్మి, భారతి మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ జ్యోతి, మానిక్, అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు, కిశర బాలికలు, మహిళలు పాల్గోన్నారు .

## ఇంటర్ పలితాల్లో మెరిసిన ఆణిముత్యం

● 470కి 467 మార్కులు సాధించిన విద్యార్థి



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 25(జనం సాక్షి)** : తెలంగాణ ఇంటర్ ఫలితాలలో భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మద్ది కిషన్ రైతు బిడ్డ అయిన మద్ది శ్రీజ ఇంటర్ పరీక్షల్లో తన ప్రతిభను చాటుకుంది. ఇంటర్ ఫస్టియర్ లో అత్యధిక మార్కులు సాధించి తన సత్తా చాటింది. ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు 467 మార్కులు సాధించింది. ఇంగ్లీష్‌లో 100 కు 98, సంస్కృతంలో 99, మ్యాథ్స్ 1ఏలో 75, మ్యాథ్స్ 1బీలో 75, ఫిజిక్స్‌లో 60, కెమిస్ట్రీలో 60 మార్కులు వచ్చాయి. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని మద్ది శ్రీజ పై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది.

# మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెడతాం

- గుండు సుధారాణి కాంగ్రెస్ లో చేరడాన్ని వ్యతిరేకిస్తున్నాం
- విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్



**వరంగల్ ఈస్ట్ , ఏప్రిల్ 25 (జనం సాక్షి) :** వరంగల్ నగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి కాంగ్రెస్ పార్టీలోకి చేరడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని పలువురు కార్పొరేటర్లు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ మేరకు వరంగల్ రాంకీలో గల 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ నివాసంలో కార్పొరేటర్లు కాంగ్రెస్ శ్రేణులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ తోపాటు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు కు తెలవకుండా వాళ్లకు చెప్పకుండా మేయర్ గుండు సుధారాణి కాంగ్రెస్ పార్టీలో చేరడం తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ మేయర్ గుండు సుధారాణిని వెలివేసిందని ఆమెను పార్టీ కార్యక్రమాలకు పిలవకుండా దూరం పెట్టిందని ప్రస్తుతం ఏకాకిగా ఉన్న గుండు సుధారాణి కాంగ్రెస్ పార్టీలో చేరడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. అంతేకాకుండా మేయర్ సుధారాణి అవినీతి అక్రమాలకు పాల్పడుతుందని నరేంద్ర కుమార్ ఆరోపించారు . అదేవిధంగా అలాంటి మేయర్ పై తాము అవిశ్వాస తీర్మానం పెట్టనున్నట్లు వెల్లడించారు. తమకు అనుకూలంగా 36 మంది కార్పొరేటర్లు మద్దతుగా ఉన్నారని నరేంద్ర కుమార్ వెల్లడించారు. దొడ్డి దారిన కాంగ్రెస్ పార్టీలో చేరిన గుండు సుధారాణికి తాము పూర్తిగా వ్యతిరేకమని నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. ఒకవేళ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకున్న తాము దానికి కట్టుబడి ఉంటామని వివరించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు పోశాల పద్మ భైరబోన ఉమా కాబట్టి కవిత ఓన్లీ స్వర్ణలత ముష్క మల్ల అరుణ సురేష్ జోషి వస్కుల బాబు చింతాకుల అనిల్ బాల్ ని సురేష్ ఎండి పుర్కాన్ రామ తేజస్విని మాజీ కార్పొరేటర్లు కేడాల పద్మ జనార్ధన్ ఎండి యాకూబ్ భాష బాసాని శ్రీనివాస్ బత్తిని వసుంధర తత్తరి లక్ష్మణ్ మేడిది రజిత నాయకులు గోరంటాల రాజు కంకల సదానందం తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న కన్నాయిగూడెం ఎస్ఐ సురేష్



**కన్నాయిగూడెం, ఏప్రిల్ 25 (జనం సాక్షి) :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామంకు చెందిన స్వరూప అనే రక్తహీనత మహిళకు అరుదుగా దొరికే ఏబీ పాజిటివ్ రక్తం అవసరం ఉందని ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ గ్రూప్ లో చూసి, కన్నాయిగూడెము ఎస్ఐ సురేష్ వెంటనే కన్నాయిగూడెం నుండి వచ్చి రక్తదానం చేసి ప్రాణదాత అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ అన్ని దానాల్లో రక్తదానం చాలా గొప్పది అని, ఆరోగ్యం గా ఉన్న అందరూ రక్తదానం చెయ్యాలని అన్నారు. హాస్పిటల్ కు వచ్చే పేషంట్స్ కు రక్తం ఎలా సమాకురుస్తున్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తదానం పై అవగాహనా కలిగించాలని బ్లడ్ డోనర్స్ కు సూచించారు. బ్లడ్ డోనర్స్ ఎస్ఐ సురేష్ ను శాలువాతో సత్కరించి ధన్యవాదములు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో సయ్యద్ వహీద్, అకౌజు సతీష్, అజాస్,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మలేరియా నిర్మూలన చేద్దాం

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ జ్యోతి

**ఖానాపురం, ఏప్రిల్ 25 (జనం సాక్షి) :** మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియా నిర్మూలన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా పరిసరాలను పరిశుభ్రతతో మలేరియా రహిత సమాజం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్,డాక్టర్ సతీష్, స్టాఫ్ నర్స్ మంగమ్మ హెల్త్ సూపర్వైజర్ రామలింగయ్య,దేవిక, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్,రాంప్రసాద్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మా నాయకుడిపై అవాకులు, చెవాకులు పేలితే సహించం

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**మహదేవపూర్ ఏప్రిల్ 25(జనం సాక్షి) :** మహదేవపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత్రికేయుల సమక్షంలో ప్రెస్ మీట్ ఏర్పాటుచేసినారు. ఈ సందర్భంగా ప్రెస్మీట్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుకోట రాజబాబు మాట్లాడుతూ నిన్న రాత్రి మహదేవపూర్ చౌకిదారి చౌరస్తాలో జరిగినటువంటి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లిపార్లమెంట్ ఎంపీఅభ్యర్థి బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపెల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ టిఆర్ఎస్ ప్రచారములో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పై అనుచితమైన టి వాక్యాలు అసత్యపు ఆరోపణలు హవాకులు చివాకులు బురదజల్లే ప్రయత్నం చేస్తు అన్ పార్లమెంట్ లాంగ్వేజ్ నోరు కు హద్దు అదుపు లేకుండా మాట్లాడడంపై తీవ్రంగా ఖండిస్తున్నానని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటి రాజబాబు అన్నారు. మహదేవపూర్ మండలంలో మీరు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లుఏన్నొ రైతులకు చేసినరుణమాఫీ ఏదో స్పష్టంగా తేల్చాలని సభ్యత సంస్కారం లేకుండా మా నాయకుడి పై హన్ పార్లమెంట్ లాంగ్వేజ్ సరి అయింది కాదని ఇప్పటికీ ప్రజలు నిన్ను ప్రజలు విస్మరించి తగిన గుణపాఠం చెప్పినారని మాట్లాడే ముందు ఆలోచన చేసి మాట్లాడాలని టిఆర్ఎస్ పార్టీ నామరూపం లేకుండా పోయేందుకు సమయం ఆసన్నమైందని ముళ్ళ మూట సదురుకొని పోయేం దుకు సిద్ధం కావాలని ఇప్పటికైనా మా నాయకుడిపై అనుచితమైన వాక్యాలు ఆరోపణలు చేయవద్దని చల్ల తిరుపతిరెడ్డి అన్నారు. మంచినీళ్ల దుర్గయ్య ఎంపిటిసి మాట్లాడుతూ ప్రాజెక్టు పేరుతో కాంట్రాక్టర్లు దగ్గర కోట్లాది రూపాయలు కమిషన్లు వసూలు చేసినట్లు నిరూపిస్తానని దమ్ముంటే ముందుకు రావాలని పుట్ట మధు కర్ కు ఎంపీటీసీ దుర్గయ్య సవాల్ విసిరినారు.

## ట్రాక్టర్ ట్రాలీ ఢీకొని వృద్ధురాలు మృతి



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 25 (జనం సాక్షి) :** మండల కేంద్రానికి చెందిన పోలు చంద్రమ్మ (91) బుధవారం సాయంత్రం భీమదేవరపల్లి లోని కస్టమర్ సర్వీస్ పాయింట్ లో పెన్షన్ డబ్బులు తీసుకొని వస్తుండగా ట్రాక్టర్ ట్రాలీ డీ కొట్టడంతో మృతి చెందారు. భీమదేవరపల్లి లోని వాటర్ ట్యాంకు వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్ ను డ్రైవరు సాత్రబోయిన బోయిన రాజేష్ అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా, అతివేగంగా ఒక్కసారిగా రివర్స్ తీయడంతో ట్రాక్టర్ వెనుక ఉన్న చంద్రమ్మకి ట్రాక్టర్ ట్రాలీ ఢీకొనటం వలన మృతురాలు శరీరంపై బలమైన గాయాలవ్వగా చికిత్స నిమిత్తం హనుమకొండలోని ఏకశిలా ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా, చికిత్స పొందుతూ మృతి చెందిందని డాక్టర్లు తెలియజేశారు. మృతురాలి కుమారుడు పోలు నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ములకనూరు ఎస్సై సాయిబాబు సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు

**పెద్దవంగర ఏప్రిల్ 25(జనం సాక్షి) :** రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గ్రామాలు అయిన సంఘటన మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలోని గురువారం ఉదయం జరిగింది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దవంగర మండలం పోచారం శివారు రేఖీయ తండాకు చెందిన బానోతు శ్రీను ఆయన మనవడు నూనావత్ అఖిరానందు తన సొంత పనులకై పెద్దవంగర కు గురువారం వచ్చారు. పనులు ముగించుకొని తన సొంత వాహనమైన టీవీఎస్ ఎక్సెల్ పై ఇంటికి తిరిగి వెళుతున్న క్రమంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో వెనకనుంచి లారీ ఢీకొనడంతో అదుపుతప్పి ఇద్దరు కిందపడిపోయారు ఇద్దరు గాయాలు కావడంతో గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్ లోని ప్రైవేట్ హాస్పిటల్ తరలించారు. దీనిపై ఎస్ఐ మహేష్ ని వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

# మలేరియా వ్యాధిని సమాజం నుండి నిర్మూలిద్దాం

### జిల్లా వైద్య అధికారి డాక్టర్ అప్పయ్య



**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 25(జనంసాక్షి) :** ప్రపంచ మలేరియా దినోత్సవం ను పురస్కరించుకొని, ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామం వారాంతపు సంత లో వైద్య సిబ్బందిచే మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మలేరియా వ్యాధిని ఉద్దేశించి మాట్లాడుతూ, సమాజం నుండి మలేరియా వ్యాధిని పారద్రోలాలని, దీనికి ప్రతి ఒక్కరు అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు అందరూ చేయూత అందించాలని తెలిపారు. మలేరియా వ్యాధి ప్లాస్మోడియం పరానజీవి వలన వస్తుందని తెలిపారు. ఈ సంవత్సరము మలేరియా దినోత్సవం యొక్క నినాదము " మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చేద్దాం" మలేరియా వ్యాధితో బాధపడుతున్న వారిలో జ్వరం, చలి, వణుకుతో కూడిన తీవ్రమైన జ్వరం, తలనొప్పి, రోజు విడిచి రోజు జ్వరం రావడం తీవ్రమైన చెమటలు పట్టి జ్వరం తగ్గిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు దగ్గరలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి, రక్త పరీక్ష చేయించుకుంటే వ్యాధి నిర్ధారణ అవుతుందని తెలిపారు. దోమల నివారణకు ఇంటి చుట్టుపక్కల ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని, నిల్వ ఉన్న నీటిలో కిరసనాయిల్ లేదా వాడిన ఆయిల్ గాని చల్లాలని, మురుగునీరు ఎప్పుడూ పారే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి, నీటి నిల్వలు అన్నింటినీ శుభ్రపరచి ఆరబెట్టి తిరిగి నింపుకోవాలని, ఓవర్ హెడ్ ట్యాంకులపై మూతలు ఉంచాలని, సెప్టిక్ ట్యాంకు గాలి గొట్టానికి మెష్ బిగించాలని, ఇంటి చుట్టూ పనికిరాని, పాతకూలర్లు, పాత టైర్లు, డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు, పగిలిన కుండలు, వాడి పారేసే పాత్రలు, సీసాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. దోమలు కుట్టకుండా కిటికీలకు బయటి తలుపులకు, దోమలు రాకుండా మెష్ ఏర్పాటు చేసుకోవాలని, సాయంత్రం చీకటి పడే ముందు, తలుపులు కిటికీలు మూసివేస్తే దోమలు ఇంట్లోకి రాకుండా ఉంటాయని, వ్యక్తిగత రక్షణకు దోమతెరలు కాయల్స్ వాడాలని, శరీరాన్ని పూర్తిగా కప్పించే దుస్తులు ధరించాలని, నిద్రించేటప్పుడు దోమతెరలు వాడాలని తెలిపారు. 2030 సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయని గూడెం వైద్యాధికారులు ప్రసాద్, రంజిత్, శ్రావణ్ మరియు అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్ రావు, సంపత్, భాస్కర్ హెల్త్ ఎడ్యుకేటర్లు, స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**పెద్ద వంగర ఏప్రిల్ 25(జనం సాక్షి)** మండలంలో విషాదం.మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామానికి చెందిన ఈదురు ప్రవళిక( 16 )గురువారం ఉదయం ఇంట్లో వేసుకొని ఆత్మహత్య చేసు కున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ప్రవళిక మహ బూబా బాద్ జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతోంది. నిన్న వెలుబడిన ఇంటర్ ఫలితాల్లో ఫీల్ అవ్వడంతో మనస్థాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఇంట్లో ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ప్రవళిక తండ్రి రాం నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ పేర్కొన్నారు.



# బీరప్ప గుడి దగ్గర హెూమాలు

**బచ్చన్నపేట ఏప్రిల్ 25 ( జనం సాక్షి)** బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో బీరప్ప కావరతి కళ్యాణం వారం రోజులపాటు జరుగుతుండగా అందులో భాగంగా గురు వారం రోజున సామూహిక హెూమలు నిర్వహించడం జరిగింది. హెూమంలో పెద్దలు. యువకులు కలిసి భార్యాభర్తలతో హెూమల్లో పాల్గొన్నారు శ్రీ శ్రీ బీరప్ప ,కామరాతి, మహ ం కాళి, పోచమ్మ వారి ఆశీస్సులు అందరికీ కలగాలని ఆ దేవుని వేడుకున్నారు



## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

## జెడ్పి సీఈవో విజయలక్ష్మి

**చిట్యాల ఏప్రిల్ 26 (జనంసాక్షి)** ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పి సీఈవో విజయలక్ష్మి అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని నైన్పాక గ్రామంలోని పెద్ద చెరువు పని ప్రదేశాన్ని జడ్పీ సీఈఓ విజయలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేసారు. అనంతరం ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ కొలతల ప్రకారం పనిచేస్తే రోజుకు 300 రూపాయలు వస్తాయని అన్నారు. అనంతరం ఓటు హక్కు పై అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్డి ఏ రవికుమార్, ఏపీఓ అబ్దుల్ అలీమ్, ఈసీ సుధాకర్, టిఏ స్వామి, పంచాయతీ కార్యదర్శి విష్ణు,ఎన్ఎంఎం ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ మలేరియా దినోత్సవం

**మహదేవపూర్ ఏప్రిల్ 25 (జనం సాక్షి )** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా మలేరియా గురించి ప్రజలకు అవగాహన కల్పి ప్రజలు పాటించవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగింది. దోమల వల్ల మలేరియా డెంగ్యూ మెదడువాపు చికెన్ గున్యా ఫైలేరియా తదితర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున నీటి నిల్వలు లేకుండా చూసుకొని దోమతెరలువాడి పరిసరాల పరిస్థితి పాటించి దోమతెరలు వాడడం కిటికీలకు జాలీలు పెట్టుకుని వారానికి ఒకరోజు ప్రతి శుక్రవారం డ్రైవ్ ఫ్రైడే పాటించడం ద్వారా కీటకాల జనిత వ్యాధులు రాకుండా ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ నీరజ. సూపర్వైజర్ సొమ్ము. స్టాఫ్ నర్స్ కీర్తి సరూప. హెల్త్ అసిస్టెంట్ రాజా రమణయ్య ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్. రాజమణి ఆశ వర్కర్లు శ్రీలత సుశీల తిరుపతమ్మ. కంటిజేంట్ వర్కర్స్ సయ్యద్ పాల్గొన్నారు.




# అరూరి రమేష్ నామినేషన్ కు తరలిన బీజేపీ శ్రేణులు

**తొర్రూరు టౌన్: ఏప్రిల్ 25 (జనం సాక్షి)** బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గారి నామినేషన్ దాఖలు కార్యక్రమానికి తొర్రూ రు మండలం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్ళడం జరిగింది.బీజేపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి వాహనాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు ఖాయం అని, ఈరోజు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జనసందోహం నిదర్శనం అని తెలిపారు.ధేశం మొత్తం బీజేపీ హవా -మోడీ హవా కొనసాగుతోంది అని ఈసారి ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో 400సీట్లు సాధించడం ఖాయమని ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ గారు ప్రదాని కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ రెండు లక్షల మెజారిటీ తో విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో మండల ఇంచార్జీ రంగు రాములు ,బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా, మండల నాయకులు పైండ్ల రాజేష్,గట్ల భరత్, రాయపురం రాజకుమార్,కాగు నడిగడ్డ సందీప్, నర్కుటి ఛలపతి రాజ్, రాజశేఖర్, జగదీష్,విజయ్ కుమార్, కుమ్మరికుంట్ల శివ, హరీష్, తదితరులు పాల్గొన్నారు.



# వేశాలపల్లిలో సమస్యలు లేకుండా చూసుకోవాలి

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**వేశాలపల్లిలో సమస్యలు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మంచి నీటి ఎద్దడి నివారణ చర్యల్లో భాగంగా భూపాలపల్లి మండల పరిధిలోని వేశాలపల్లి గ్రామంలో గల డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో ఏర్పాటు చేసిన మంచి నీటి సంపును పరిశీలించి సంపు నీటి నిలువ సామర్థ్యాన్ని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీలోని నాలుగవ అంతస్తు బిల్డింగ్ ఎక్కి నీటి సరఫరాకు ఏర్పాటు చేసిన ట్యాంక్ లను కలెక్టర్ పరిశీలించారు. తర్వాత కాలనీ ప్రజలతో మంచినీటి సరఫరాపై కలెక్టర్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పడక గదుల ఇళ్ల లబ్ధిదారులు వారికి కేటాయించిన ఇళ్లను అమ్మినట్లైతే చట్టరీత్యా చర్యలు తీసుకుం టామని అన్నారు. సగటున ఒక కుటుంబం అద్దె ఇంట్లో ఉంటే కనీసం రూ.2 వేల నుండి రూ.3 వేలు అద్దె చెల్లించాల్సి వస్తుందని అది సంవత్సరానికి దాదాపు రూ.30 వేలు అవుతుందని, అద్దె కట్టలేని నిరు పేదలను గుర్తించి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించామని అన్నారు. కేటాయించిన ఇళ్లను లబ్దిదారులు సద్వినియోగం చేసుకొని సంతోషంగా ఉండాలి కానీ ఇళ్లను అమ్ముకోవడం సరైంది కాదని చెప్పారు. ఇందుకనుగుణంగా కాలనీలో ఏర్పాటు చేసుకున్న సొసైటీ కమిటీ వారు ఎవరైనా లబ్దిదారులు ఇళ్ళు అమ్మినా లేదా వేరే వారికి కిరాయి ఇచ్చినట్లైతే మునిసిపల్ అధికారులకు తెలియ చేయాలని అన్నారు. అలాగే కాలనీలో ఏదేని సమస్యలు వస్తే మీ పరిధిలో నిర్వహణకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్లంబర్, వాటర్ మెన్ ఇతరత్రా అవసరాల రీత్యా నగదు అవసరం అవుతుందని లబ్ధిదారులు ప్రతి నెలా కాలనీ నిర్వహణకు కొంత నగదు జమ చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు డ్రైనేజితో పాటు కాలనీ చుట్టూ ప్రహారి గోడ నిర్మించాలని, కాలనీకి సరిపడు విద్యుత్ సరఫరాకు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. ఇందుకనుగుణంగా క్రమేపి విడతల వారిగా సౌకర్యాలు కల్పిసామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఈ కమిషనర్ రాజేశ్వర్,ఏఈ రోజా తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

**వెంకటాపూర్(రామప్ప)ఏప్రిల్ 25(జనంసాక్షి):**-ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆదేశాల మేరకు జిల్లాలో వడదెబ్బపై వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో ఉపాధి హామీ కార్మికులకు వడదెబ్బ పడకుండా అవగాహన కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. నల్లగుంట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.పనులకు వెళ్లేవారు ఈ యొక్క ఓఆర్ఎస్ పాకెట్ ను వెంట తీసుకెళ్లాలని,అవసరమైన చోట దీనిని ఉపయోగించుకోవాలని తెలిపారు.ఇదే కాకుండా నిమ్మరసం,మజ్జిగ, పళ్ళరసాలు వంటివి సేవించాలని తెలిపారు.ఓఆర్ఎస్ ప్యాకెట్ లేని సందర్భంలో మన ఇంట్లో కూడా మనము ఓఆర్ఎస్ ద్రావణాన్ని తయారు చేసుకోవచ్చును.చిటికెడు ఉప్పు,చారెడు పంచదార, ఒక లీటర్ నీటిలో కలిపి వాటికి నిమ్మరసం కలిపినట్లయితే మనకు ఓఆర్ఎస్ ద్రావణం తయారవుతుంది.దీనిని కూడా సేవించవచ్చు అని కార్మికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ సకినపెల్లి లలిత తదితరులు ఉన్నారు.



# పోలీసుల తనిఖీల్లో 8.43 లక్షల స్వాధీనం

## వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ వెల్లడి



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 25 (జనం సాక్షి)** ఇలాంటి అనుమతి లేకుండా డబ్బు తరలిస్తున్న వ్యక్తుల నుంచి డబ్బును స్వాధీనం చేసుకున్నట్లు వరంగల్ ఏసీబీ నందిరాం నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం పూర్తి వివరాలు వెల్లడించారు. వరంగల్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యములో రాబోయే లోకసభ ఎలక్షన్ లలో భాగంగా నిర్వహించిన వాహనాల తనిఖీలో అండర్ బ్రిడ్జి , వరంగల్ ఏరియా లో సరియైన ఆధారాలు లేకుండా నగదు డబ్బు రవాణా చేస్తున్న 1). బరుపట్ల అరుణ్ , శాఖరాశికుంట , వరంగల్ కు చెందినతని వద్ద రూ. 3.00.000-/- రూపాయలు 2) అంకతి ప్రవీణ్, పెరుకవాడ, వరంగల్ అను అతని వద్ద రూ : 1.50 .000 /- 3) రాజ్ కుమార్ అగర్వాల్ , వరంగల్ అను అతని వద్ద రూ. 83.000/- 4) ఆశిష్ , హన్మకొండ అను అతని వద్ద రూ . 77,700/- 5) వనమాల వీర బద్రం , O- సిటీ వరంగల్ అను అతని వద్ద రూ . 70.700/- 6) సాదువుల సాంబ శివ రావు, కరీమాబాద్, వరంగల్ అను అతని వద్ద రూ : 60.000/- 7) కట్టరి రవీందర్ రావు వరంగల్ అను అతని వద్ద రూ.50. 500/- 8) సిరిమల్ల శ్రీకాంత్ వరంగల్ అను అతని వద్ద రూ.51.000/- ఎలాంటి డాక్యుమెంట్స్ లేకుండా రవాణా చేస్తున్నందున స్వాధీనంలోకి తీసుకొని మొత్తం నగదు రూ. 8.43.100/- ఎలక్షన్ కమిటి వారికి తగు చర్య నిమిత్తం అప్పగించనైనది. ఇట్టి వాహనాల తనిఖీలో .గోపి, ఇన్స్పెక్టర్ మట్వాడ పోలీస్ స్టేషన్, పి మల్లయ్య ఇన్స్పెక్టర్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్. శివ కుమార్ ఇన్స్పెక్టర్, ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ పాలననే కోరుకుంటున్న దేశ ప్రజలు

## బిజెపి మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్



**స్టేషన్ ఘన్ పూర్ , ఏప్రిల్ 25 , (జనం సాక్షి ) :**దేశ ప్రజల ంతా మోడీ పాలన కోరుకుంటున్నారని, ముచ్చటగా మూడోసారి బిజెపి పార్టీని గెలిపించడాని కి ప్రజల సిద్ధంగా ఉన్నారని, అందులో భాగంగా బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్ పిలుపునిచ్చారు.గురువారం భారతీయ జనతా పార్టీ బిజెపి వరంగల్ పార్లమెంటరీ అభ్యర్థిగా అరూరి రమేష్ నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా చిల్పూర్ మండలంలోని బీజేపీ అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యం లో మండలంలోని వివిధ గ్రామాల కార్యకర్తలు, నాయ కులు అభిమానులు చిల్పూర్ మండల కేంద్రం నుండి భారీ ఎత్తున బయలుదేరారు . మండల ఇంఛార్జి శ్రీని వాస్ రెడ్డి,చిల్పూర్ మండల బీజేపీ అధ్యక్షులు గంటే ఉపేందర్ యాదవ్ బిజెపి కార్యకర్తలకు జెండా ఊపి ప్రారంభించారు. అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నిక ల సందర్భంగా అనేక హామీలు ఇచ్చి, ఆరు గ్యారెంటీ లు అమలుచేస్తామని చెప్పి ఏఒక్క హామీ సరిగా అమ శలు చేయలేకపోయారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క హామీ నెరవేర్చలే దని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఇచ్చిన హామీలు నెరవేర్చడం జరిగిందన్నారు. మోడీ చేసిన అభివృద్ధిని చూసి బూతు స్థాయిలో గ్రామ గ్రామం తిరుగుతూ మోడీ చేసిన పనులను ప్రజలకు అవగా హన కలిపిస్తూ వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ ను అత్యధికమెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ,వెలిశాల శ్రీనివాస్ ,మధు నాయక్ ,మండల నాయకులు తాళ్ల పల్లి లింగమూర్తి గౌడ్ ,మండల బీజేవైఎం అధ్యక్షుడు తోట రంజిత్ కుమార్,కాదుకాయ రమేష్ , అశోక్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ్ నాయక్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం



**ఖానాపూరం ఏప్రిల్25జనం సాక్షి** మహా బాధ్ పార్లమెంట్ అభ్యర్థి సీతారామ్ నాయక్ గెలుపు కోరుతూ మండలంలోని మంగళవారం పేట బుధరావుపేట గ్రామాల్లో గురువారం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంనిర్వహించారు. ఈ సంద ర్భం గారాజు యాదవ్ మాట్లాడు తూకేంద్ర ప్రభుత్వ సంక్షేమ పతకాలను, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో ఈ 10 సంవత్సరాల కాలంలో వారు సాధించిన విజయాలు, అయోధ్య రామ మందిరం, ట్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370, రద్దు,ఉచిత కరోనా వ్యాక్సిన్, ఉచితంగా ప్రతి పేద వారికీ 5 కిలోల బియ్యం, వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న బీజేపీ కి అవకాశం ఇవ్వాలని మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి సీతారాం నాయక్ గెలిపించాలని ఓటర్ మహాశాయులను విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, ప్రధాన కార్య దర్శి జల్లి మధు, బూత్ అధ్యక్షులు నర్లపూరం పాపయ్య, కిరణ్, కళ్యాణి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పై అవగాహన సదస్సు



**బచ్చున్నపేట ఏప్రిల్ 25 ( జ నం సాక్షి)**ప్రతి ఒక్కరూ ప్రజా స్వామ్యంలో ఓటు హక్కును విని యోగి ంచుకోవాలని బచ్చ న్నపేట తహసిల్దార్ విశాలాక్షి. డి ఏ ఓ వినోద్ కుమార్ అన్నా రు. గురువారం మండల ంలో ని చిన్న రామ్ చర్ల గ్రామంలో ఓటు హక్కు పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఓటు ఎంతో విలువైనదని ఓ టు ద్వారా తమకి ఇష్టమైన నాయకుడిని. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే ప్రభు త్వాన్ని ఎన్నుకునే హక్కు ఓటు ద్వారానే సాధ్యమన్నారు . ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధమని అందుకు ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఓటు స్లిప్పులను ఓటర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బుర్ర భానుచందర్. గ్రా మ ప్రజలు ఉన్నారు

# రాష్ట్ర స్థాయిలో Bi p c లో రెండవ ర్యాంకు

## సాధించిన సృజన కు ఘన సన్మానం



**భైంసా ఏప్రిల్ 25 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, భైంసా పట్టణ ంలోని గురువారం రోజు ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ ( ఐపీఎస్) పోలీసు కానిస్టేబుల్ గా భైంసా పోలీస్ టౌన్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా కు విధులు నిర్వహిస్తున్న అంబాదాస్ కూతురు అయిన జి. సృజ నకు ఏ ఎస్ పి కాంతిలాల్ పటేల్ ఘన సన్మానం చేశారు నిన్న తేదీ 24-04-2024 రోజున ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో జి. సృజన %దీఱ్రా.జ% గ్రూప్ నందు మొదటి సంవత్సర ఫలితాలలో మొత్తం 440 మార్కులకు గానూ 437 మార్కులు పొంది రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించినందున తన కార్యాలయము లో ఆ అమ్మాయిని ఘనముగా సన్మానించి, నగదు ప్రోత్సహాకం అందించారు. మరియు జి. సృజన ప్రస్తుతము శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, మియాపూర్ యందు చదువుతుంది, రాష్ట్రాస్థాయిలో రెండవ ర్యాంకు సాధించడం గర్వకారణము అని ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ జి. సృజన ను మరియు వారి తండ్రి అంబదాస్ ను అభినందిచారు. ఈ కార్యక్రమము యందు భైంసా టౌన్ సీఐ రాజారెడ్డి, టౌన్ ఎస్ఐ లు షరీఫ్, గౌస్, అమోస్ మరియు నారాయణ్ సింఘ్ లు ఉన్నారు

# టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరికలు




**పెద్దవంగర ఏప్రిల్ 15(జనం సాక్షి )** టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ లో చేరికలు తొర్రురు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి.ఆధ్వర్యంలో పెద్దవంగర మండలం వడ్డేకోతపల్లి గ్రామానికి చెందిన ముత్తినేని రమాదేవి శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, తంగలపల్లి మల్లికార్జున చారి రైతు సమన్వయ కమిటీ చైర్మన్ వారితో పాటు 25 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజినామా చేసి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి. సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు నెహ్రూ నాయక్, పిఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షులు మురళి, ముఖ్యనాయకులు, మాజీ సర్పంచ్ లు, యూత్ నాయకులు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## పరిశుభ్రతను పాటించండి మలేరియాను పారదొలండి డాక్టర్ సిహెచ్ శ్రీకాంత్



**వెంకటాపూర్(రామప్ప)ఏప్రిల్5 (జనంసాక్షి):**-పరిసరాల పరిశు భ్రతను పాటించి మలేరియాను దేశం నుండి పారదోలాలని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిహెచ్ శ్రీకాంత్ అన్నారు.ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరిం చుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు 2030 నాటికి మలేరియా రహిత ప్రపంచాన్ని నిర్మిద్దాం అనే నినాదంతో ఈ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు వైద్యాధికారి చీర్ల శ్రీకాంత్ తెలియజేశారు. దోమల వలన మలేరియా బోదకాలు లాంటి జబ్బులు సోకే అవకాశం ఉన్నందున ప్రజలు ఇండ్లలో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని కొబ్బరి బోండాలు, పాత టైర్లు, లాంటి ఇతర వస్తులలో వర్షపు నీరు చేరుకొని దోమలకు ఆవాసంగా మారే అవకాశం ఉన్నందున వాటిని ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రిషిత,డాక్టర్ చందన,పిహెచ్ఎన్ఓ శోభ, ఫార్మసిస్ట్ రాజమణి,ఎన్సిడి స్టాఫ్ నర్స్ రజిత, ఎల్టి కృష్ణ,ఏఎన్ఎం సూర్య కాంతం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన వరంగల్ మేయర్ సుధారాణి



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 25 (జనం సాక్షి)** వరంగల్ నగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత కొంతకాలంగా మేయర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారని విస్తృత ప్రచారం జరిగింది. అయితే మధ్యలో కొంత అనుచిత వాతావరణ ఏర్పడడంతో మేయర్ సుధారాణి కాంగ్రెస్ లో చేరుతారా లేరా అని అనుమానం ఏర్పడింది. ఏది ఏమైనా కాంగ్రెస్ నేతలు జగ్గారెడ్డి, కోదండ రామ్ రెడ్డి సమక్షంలో సుధారాణి కాంగ్రెస్ పార్టీలో చేరడం తో పాటు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పుకోవడం జరిగింది. ఏది ఏమైనా వరంగల్ నగరంలో బి ఆర్ ఎస్ పార్టీకి గట్టి షాకే తగిలింది.

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ నాయకులు



**ఏటూరునాగారం,ఏప్రిల్ 25(జనంసాక్షి).**ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం. మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చావ భాస్కర్, బట్టరిశెట్టి గౌతం, సుంకరి శ్రీనివాస్, జెగజెంపుల సమ్మయ్య, లకు మంత్రి ధనసరి అనసూయ సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కపి పార్టీలోకి ఆహ్వానించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, నాయకులు ఎర్రబెల్లి మనోజ్, చిటమట రఘు, ఖలిల్, నామకరం చంద్ గాంధీ, అయూబ్, ముక్కెర లాల్లయ్య, సులేమాన్, గంపల శివ, హన్మంత్, పాగా నాగారాజు, శ్రీనివాస్, రంజిత్, నర్సింహారావు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు తీర్చేంతవరకు అధికారులతో ఓటు వేసేది లేదంటున్న రాజారం గ్రామస్తులు



**చెన్నూర్, ఏప్రిల్, 25 (జనం సాక్షి)** నియోజక వర్గంలోని కోటిపల్లి మండలం రాజారం గ్రామంలో గ్రామస్తులంతా కలిసి సమస్యలు తీర్చేంతవరకు ఓటు వేయబోమని చేసిన తీర్మానం చర్చనీయాంశంగా మారడంతో గ్రామాన్ని అధికార యంత్రాంగం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్తులతో సమస్యలు పరిష్కారమయ్యే దిశగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని ఓటు చాలా విలువైనదని ఓటుతో మంచి నాయకున్ని ఎన్నుకొని అభివృద్ధి సాధించుకోవాలని పలు విధాలుగా గ్రామస్తులకు రెండు రోజులుగా ఎంపీడీవో భూమయ్య, డిటి నవీన్, ఎస్ఐ రాజేందర్, ఆర్ ఐ రాజలింగులు అవగాహన కల్పిస్తూ హామీలు ఇచ్చినప్పటికిని ఒసే మీరా అంటున్న గ్రామస్తులు చేసేదేమీ లేక అధికారులు వెను తిరగడం జరిగింది. గ్రామస్తుల కఠిన నిర్ణయం ఇటు అధికారులను అటు నాయకులను ఇబ్బందులు పెడుతున్నప్పటికిని కనీస మౌలిక వసతులు త్రాగునీరు రోడ్డు మార్గం కల్పించక గత ప్రభుత్వాలు విఫలమయ్యాయాన్ని మా గోడును పట్టించుకునే నాధుడు కరువయ్యారని ఇప్పటికైనా సమస్యలు పరిష్కరిస్తే ఓటు వేస్తామని గ్రామస్తులు అంటున్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కు ఓటే ఆయుధం



### వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి

### బల్దియా ప్రధాన కార్యాలయ అవరణ లో ముగ్గుల పోటీలు

**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 25 (జనం సాక్షి)** ప్రజాస్వామ్య పరిరక్షణ కు ఓటే ఆయుధం అని వరంగల్ జిల్లా స్వీప్ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు.లోక్ సభ ఎన్నికల నేపద్యం లో 15- వరంగల్ లోక్ సభ నియోజక వర్గ పరిధి 106%-%వరంగల్ (తూర్పు) నియోజక వర్గానికి సంబందించి స్వీప్-2024(సిస్టమాటిక్ ఓటర్ఎడ్యుకేషన్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమం లో భాగం గా గురువారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో లీడ్ బ్యాంకు వారి సహ కారంతో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథి గా స్వీప్ నోడల్ అధికారి తో కలిసి అదనపు కమిషనర్ అనుసుర్ రషీద్ తో ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు.అనంతరం వరంగల్ జిల్లా నోడల్ అధికారి మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధిలో ఓటింగ్ శాతాన్ని పెంచడానికి వినూత్నంగా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ముగ్గుల ద్వారా ఓటర్లలో చైతన్యం తేవడానికి మెప్మా ఆధ్వర్యం లో లీడ్ బ్యాంక్ వారి సహకారం తో పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజలకు ఓటింగ్ ప్రాధాన్యాన్ని తెలియజేయడం, ప్రజలు పెద్దయెత్తున పోలింగ్ లో పాల్గొని ఓటింగ్ శాతాన్ని పెంచడం, ప్రజాస్వామ్యం అనునది ఓటు హక్కు ద్వారా మాత్రమే సాధ్యమని, ఓటు హక్కు మన ప్రాథమిక బాధ్యత మరియు విధి అని రానున్న ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి అంటే ఓటు వేయడం అత్యంత ముఖ్యమని, ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడే ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యం అంటారని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలలో మన దేశం ఒకటని, ఓటును వినియోగించుకోవడం ద్వారానే ప్రజా ప్రభుత్వంలో ప్రజలు భాగస్వాములు అవుతారని 1988వ సం. నుండి 18 సం.లు నుండిన ప్రతి ఒకరికి కుల మత జాతి వర్గ భాష అనే భేదాలు లేకుండా ఓటు హక్కును ఆర్టికల్ 326 ద్వారా కల్పించడం జరిగిందని, గత ఎన్నికల్లో 62.7% మాత్రమే పోలింగ్ నమోదు కావడం జరిగిందని,37.3% మంది పోలింగ్ కు దూరంగా ఉన్నారని, 100% పోలింగ్ జరిగినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యంగా పేర్కొనడం జరుగుతుందని,ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా పిడబ్ల్యుడి ఓటర్లు మహిళల కు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లా లో యూత్ కోసం ప్రత్యేకం గా పోలింగ్ బూత్ మోడల్ పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేస్తున్నామని, ఓటు వేయడం అందరి బాధ్యత అని తెలియజేయడం కోసం ప్రధాన కూడళ్లలో రైల్వే స్టేషన్లు బస్ స్టేషన్లలో సెల్ఫీ పాయింట్ల ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతూ విస్తృత ప్రచారాన్ని కల్పిస్తున్నామని నోడల్ అధికారి తెలియజేశారు. ముగ్గుల పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతుల తో పాటు పోటీల్లో పాల్గొన్న మహిళలకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అధికారుల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న మహిళల చేత ఎన్నికల ప్రతిజ్ఞను నిర్వహింప చేశారు.

ఇట్టి కార్యక్రమంలో పోలింగ్ మెటీరియల్ నోడల్ అధికారి విజయలక్ష్మి పిడబ్ల్యూడి చీఫ్ నోడల్ అధికారి సత్య లక్ష్మి సిడిపిఓ విశ్వజ యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సత్యం లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు వరంగల్ (తూర్పు) నియోజక వర్గ నోడల్ అధికారి రాజేష్ కుమార్ టిఎంసి రమేష్ ఐ సి డి ఎస్ సూపర్వైజర్ వెంకట రమణి సి ఓ లు తదితరులు పాల్గొన్నారు

## వేసవి కాలంలో ఆయిల్ ఫామ్ తోటలను జాగ్రత్తగా కాపాడుకోవాలి

### రాష్ట్ర ఉద్యానశాఖ సంచాలకులు కె. అశోక్ రెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**వేసవిలో ఆయిల్ పామ్ తోటలను కాపాడుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన శాఖ రాష్ట్ర సంచాలకులు కె.అశోక్ రెడ్డి అన్నారు. గురువారం వరంగల్ జిల్లా ఉద్యాన అధికారి కార్యాలయం నుండి వేసవిలో పామాయిల్ మొక్కల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై అన్ని జిల్లాల ఉద్యానశాఖఅధికారులతో ఆయన వీడియోకాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఉద్యాన అధికారి సంజీవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటి నుండి మూడు సంవత్సరముల వయస్సు గల ఆయిల్ ఫామ్ తోటలలో మొక్కకు మూడు అడుగుల దూరంలో జనుము లేదా జీలుగు మొదలగు పచ్చిరొట్టను చెట్టు మొదట్లో విత్తేందుకు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.జనుము పూతకు వచ్చిన వెనువెంటనే చిన్న చిన్న ముక్కలుగా కోసి పాదు చుట్టు వేసుకోవాలనీ మూడు సంవత్సముల లోపు వయసున్న తోటలలో అప్పుడే వచ్చిన పుష్పగుచ్చాలను, ఎండిన ఆకులను, వరిగడ్డిని, మొక్కజొన్న చొప్పను



మొక్కల మొదల్లలో మల్చింగ్ గా వేయాలనిమూడేళ్ళ లోపు వయస్సున్న ఆయిల్ పామ్ తోటలో మొక్క దగ్గర లోతుగా దుక్కులు దున్నటం గాని చేయరాదని. దీనివలన నీరు ఆవిరై మొక్కకుసరిపోయేంతగా లభించదు అన్నారు. నీటి యాజమాన్యంలో బాగంగా రైతులందరు విధిగా ప్రతి మొక్కకు గంటకు 8 లీటర్ల సామర్ధ్యం గల రెండు డ్రిప్పర్లను అమర్చుకొని 2 నుండి 3 గంటలు నీరు అందివ్వాలనిఏప్రిల్, మే మాసాల్లో ఆయిల్ పామ్ మొక్క పాదుల్లో తడి అరనివ్వకుండా చూసుకోవాలనికాతకు రాని తోటల్లో నీటి ఎద్దడి వల్ల మొక్క పెరుగుదల తగ్గినా కాని చనిపోయే ఆస్కారం చాలా తక్కువగా ఉంటుందని అదేవిధంగా అవసరం మించి ఎక్కువ నీటిని ఇవ్వటం వల్ల భూమి లోని పోషకాలు అడుగు భాగం లోకి వెళ్లి చెట్టుకు అందకుండావృధా అవటం జరుగుతుందని, నీటి ఎద్దడి వల్ల పామాయిల్ మొక్క గెలసైజు తగ్గదు కాని రెండు సంవత్సరముల తరువాత మగ పుష్పాలు వస్తాయనిభూగర్భ జల మట్టం తగ్గటం వల్ల ఆయిల్ పామ్ మొక్కలకు నష్టం జరగదని, దిగుబడి రాదని ఎలాంటి అపోహలకు లోను కాకూడదనిరాష్ట్ర ఉద్యానశాఖ సంచాలకులు అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు రమేష్, సునీల్ కుమార్, ఆయిల్ పామ్ కంపెని నర్సరీ ఇంచార్జీ గవాస్కర్, అరవింద్ , శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా వ్యాధిని సమాజం నుండి నిర్మూలిద్దాం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య



**ములుగు బ్యూరో,ఏప్రిల్25(జనం సాక్షి):-** ప్రపంచ మలేరియా దినోత్సవం ను పురస్కరించుకొని,ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామం వారాంతపు సంత లో వైద్య సిబ్బందిచే మలేరియా పై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ యొక్క ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మలేరియా వ్యాధిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరము ఏప్రిల్ 25వ తేదీన ప్రపంచ మలేరియా దినం జరుపుకుంటామని తెలిపారు. మొట్టమొదటిగా ఇది 2008వ సంవత్సరమున ప్రారంభించడం జరిగిందని,మలేరియా వ్యాధిని నిర్మూలించవచ్చని,నివారించవచ్చని,మలేరియా వ్యాధికి చికిత్స ఉందని తెలిపారు.సమాజం నుండి మలేరియా వ్యాధిని పారద్రోలాలని, దీనికి ప్రతి ఒక్కరు అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు,యువకులు,స్వచ్ఛంద సేవా సంస్థలు అందరూ చేయూత అందించాలని తెలిపారు.మలేరియా వ్యాధి ప్లాస్మోడియం పరానజీవి వలన వస్తుందని తెలిపారు.ఈ సంవత్సరము మలేరియా దినోత్సవం యొక్క నినాదము మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చేద్దాం..మలేరియా వ్యాధితో బాధప డుతున్న వారిలో జ్వరం ,చలి, వణుకుతో కూడిన తీవ్రమైన జ్వరం, తలనొప్పి, రోజు విడిచి రోజు జ్వరం రావడం తీవ్రమైన చెమటలు పట్టి జ్వరం తగ్గిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి.ఇలాంటి లక్షణాలు ఉన్నవారు దగ్గరలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి ,రక్త పరీక్ష చేయించుకుంటే వ్యాధి నిర్ధారణ అవుతుందని తెలిపారు. దోమల నివారణకు ఇంటి చుట్టుపక్కల ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని,నిల్వ ఉన్న నీటిలో కిరసనాయిల్ లేదా వాడిన ఆయిల్ గాని చల్లాలని, మురుగునీరు ఎప్పుడూ పారే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి, నీటి నిల్వలు అన్నింటినీ శుభ్రపరచి ఆరబెట్టి తిరిగి నింపుకోవాలని,వ్యక్తిగత రక్షణకు దోమతెరలు కాయల్స్ వాడాలని,శరీరాన్ని పూర్తిగా కప్పించే దుస్తులు ధరి ంచాలని, నిద్రించేటప్పుడు దోమతెరలు వాడాలని తెలిపారు. 2030 సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయని గూడెం వైద్యాధికారులుప్రసాద్,రంజిత్ మరియు శ్రావణ్ మరియు అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ హెల్త్ ఆఫీసర్ సంపత్ రావు,సంపత్,భాస్కర్ హెల్త్ ఎడ్యుకేటర్లు, స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు స్లిప్లను తప్పనిసరిగా పంపిణీ చేయాలి

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వల్లెం సుహాసిని



**స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్ 25 , (జనం సాక్షి ) :**బిఎల్వోలు తప్పనిసరిగా ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలని పంపిణీ చేయడంతో పాటు వారి సంతకం కూడా తీసుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వల్లెం సుహాసిని అన్నారు. మండలంలోని తాటికొండ, కొత్త పెల్లి తదితర గ్రామాలలో ఓటర్స్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్నిస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వల్లెం సుహాసిని స్టేషన్ఘన్పూర్ తాహసిల్దార్ డి వెంకటేశ్వర్లు తో కలిసి ప్రారంభించారు. పలు గ్రామాల్లో ఓటరు పోల్ స్లీప్ ల పంపిణీ నీ ప్రారంభించి ఇట్టి ఓటరు పోల్ స్లిప్పుల పంపిణీ ని కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయడం జరిగిన ది. ఈసందర్భంగా మండలం నందలి అందరూ బూత్ లెవల్ అధికారులు ఈరోజు నుండి స్లిప్ ల పంపిణీ ప్రారంభించి ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి పోల్ చిట్టీలు అందజేసి వారికి పోల్ స్లీప్ లు ముట్టినట్టుగా వారి కుటుంబంలో ఒకరి సంతకాలు తీసుకోవాల్సిందిగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్, ఆర్ ఐ అర్జున్, బి ఎల్ వోలు పద్మ, ధనలక్ష్మి,అరాఫత్, లాల్, రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో సమత జూనియర్ కళాశాల ప్రభంజనం

**తొర్రూరు టౌన్ ఏప్రిల్ 25 జనం సాక్షి**బుధవారం తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని సమతా కళాశాల అత్యుత్తమ ఫలితాలను కనబరచడం జరిగింది. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 952 మార్కులు సాధించిన ఎన్ .శివానంద్ జిల్లా స్థాయి ర్యాంకులు పొందడం జరిగింది అలాగే జి .రాజేష్ 1000 మార్కులకు గాను 906 మార్కులను సాధించడం జరిగింది, బైపిసి ద్వితీయ సంవత్సరంలో ఎండి. అఫీఫా 1000 మార్కులకు గాను 881 మార్కులను, డి .సంగీత 1000 మార్కులకు గాను 810 మార్కులు, సీఈసీ ద్వితీయ సంవత్సరం లో డి .రమ్య 1000 మార్కులకు గాను 747 మార్కులు, ప్రథమ సంవత్సరంలో బైపీసీలో ఏ. బాలకృష్ణ 440 మార్కులకు గాను 400 సాధించడం జరిగింది .ఈ ఫలితాలను ఉద్దేశించి కళాశాల కరస్పాండెంట్ కోట .రఘునాథరెడ్డి మరియు కళాశాల ప్రిన్సిపల్ జంజీరాల .రవీందర్ మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, విద్యార్థుల వెన్నంటి ఉంటూ అత్యుత్తమ బోధన అందించిన అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# పోలింగ్ శాతం పెంచే విధంగా కృషి చేయాలి

## పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ అన్నారు. భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు, కమలాపురం, అజాంనగర్ లలో పోలింగ్ కేంద్రాలను గురువారం ఆమెతనిఖీ చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరే లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ శాతం పెంచేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు మౌలిక సదుపాలను ఏర్పాటు చేయాలని, ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల వద్ద నీడ ఉండేవిధంగా టెంట్లు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం మరుగుదొడ్లు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అభ్యర్థుల గుర్తులు స్పష్టంగా కనపడే విధంగా లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వికలాంగులు, వయో వృద్ధుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, వీల్ ఛైర్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు గ్రామస్థాయి నుండి ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, స్ట్రాంగ్ రూము వద్ద 24/7 సీఆర్పీఎఫ్ భద్రతా దళాల పటిష్ట నిఘా ఉండాలని అన్నారు. సి సి కెమెరాలను, విజటర్స్, సిబ్బంది విధుల రిజిస్టర్ లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా భూపాలపల్లినియోజకవర్గ పరిధిలో లోక్ సభ ఎన్నికల నిర్వహణకై చేస్తున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా అబ్జర్వర్ కు క్లుప్తంగా వివరించారు. అంతకుముందు జిల్లాకు అందించి స్వాగతం కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారి సంజీవరావు, ఆర్డీఓ మంగిలాల్, డీఎస్పీ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న గుడుంబా పట్టి వేత



**కన్నాయిగూడెం, ఏప్రిల్ 25జనం సాక్షి,**వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండలంలో ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో విస్తృత వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే తుపాకుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గుట్టలగంగారం పొలిమేరల్లో వాహన తనిఖీలు నిర్వహి ంచడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన జాటోతు వసంత్ (26)సంవత్సరాలు మరియు జయశంకర్ భూపాలపల్లి మండలానికి చెందిన అజ్మీర అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనముపై (టీఎస్ 25A41 12)నిషేధిత గుడుంబాను కన్నాయిగూడెం మండలానికి అక్రమ రవాణా చేయడం జరిగింది. వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయడం జరిగింది. దీంతో భద్రతా సిబ్బంది పట్టుకోవడం జరిగింది.5ప్యాకెట్లు ద్వారా సుమారు 50లీ టర్ల గుడుంబాను తరలిస్తున్నట్లు కన్నాయిగూడెం ఎస్ఐ సురేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు. గుడుంబా తరలించడానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన జెడ్పిటిసి



**చిట్యాల ఏప్రిల్ 25( జనంసాక్షి)** మండలంలోని తిర్మలాపూర్ గ్రామ వాస్తవ్యులు గోల్కొండ సదానందం- సరోజన కుమారుడు నరేష్ వెడ్స్ అనన్య రిశప్షన్ కు జడ్పీటీసీ గొర్రె సాగర్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.వారివెంట పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పిట్ట సురేష్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇజ్జిగిరి ఆనందం, నీరడి నారాయణ, కుమారస్వామి ,యూత్ నాయకులు నల్ల నవీన్, ఓదెల ,విజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

